# ముప్పన్న





"ముగప్పన్" అరవదేశీయుడు, తమిళ భాషాకోవిదుడు. అయినా తన అరవైయో సంవత్సరం ముగిసేవఱకు తెనుగుదేశంలో అటవీశాఖయందు పై ఉద్యోగిగా, అనగా 'ఫారెస్టర్'గా పని చేసి, తన నెమటవంతనూ మన్యం సీమకేధార పోసి, వన్యమృగాలమధ్య ధైర్యసాహసాలతో కమాను జరిపిన ఘటికుడు, వృద్ధ కాయుడు.

అతని భార్య ఆంధ్రావనిలోనే తన యౌవనమువంకలా, అతి రమ్యముగా, మిక్కిలి తేటతెల్లముగా, ఎక్కడకు భర్త వెడుతూంటే అక్కడకు అనుసరిస్తూ, ఎక్కువ వైభవంగా కాలక్షేపం చేసిన కళ్యాణ వంతురాలు. ఆమె పేరు "తులసీతుల్యామ్మాళ్". భర్తకంటె తొందఱగా ఆమె తెనుగుభాష నేర్చుకుంది. భర్తకంటె సుందరంగా ఆమె తెనుగు అలవాటు అలవరుచుకుంది. భర్త కంటె చనువుగా ఆమె తెనుగువారిలో మసలడం అభ్యసించింది. భర్త కస్తమసం తెనుగుదేశ మందలి తెలియరాని విపినాలలో సింహాలను పెద్దపుల్లను, చిఱుతపుల్లను, నివంగులను వేటాడుతూ వాటియొక్క చర్మా

శ్రీ కవికొండల వెంకటరావు

లను ఒలిపించి జాగ్రత్త పఱుచుకోవడం పరిపాటి అవితే; ఈమె తెనగువారిమాట, వనము, మానవస్వభావము అవగాహనం గావించుకుంటూ, అందరిలాగా తాను కూడా రంగు-చెంగు సింగారాలు కావించుకుంటూ పేరంటానికి పిలుస్తూ, వెడుతూ, ఒరుగుపొరుగువారిని పలుకరిస్తూ, మాటు పిలుస్తూ, మంచి ఆవిడ అని అనిపించుకోవడం జన్మసాఫల్యము.

ముగప్పన్ 'రిటైర్'ై వెళ్లిపోయేటప్పుడు ఆ దంపతులను అనుకోని ఆదరాభిమానాలు కానవరుస్తూ తెనుగువారు వీడ్కోలు విందు గావించారు. ఆ విందుసందర్భంలో "కట్టుకో నామాన నా!" అని ఒక "ముప్పన్న" పట్టుకోక నడుంకు చుట్టబెట్టుకున్నది "వలిబుర్చునా కద్దా!" అని సందేహిస్తూనే పవిటకొంగు పిడుమీద 20 డాలా ఎగర నిమ్ముకుంటూ, ఉండుండిదాని తేటగుండా ఒక సుంద్రని సుందుదెబ్బ కన్నుం కంటి చూపులా కావసచేసింది. అప్పటికి ఆ వెను వి యూశైయేళ్లో యుండవచ్చు. ఏమా అంటే తల పండిపోయింది. బుగ్గలు ఎండు ఒంద్రలా ముక్కిపోయాయి. ఎదకప్పు మైదానంమీద అరబఱచిన మడతుండులా వుంపిపోయింది. కాని పట్టుపట్టీమీద ఆమె బట్ట-అదేమో-ఆ పొద్దు అతి విజృంభించి చూపఱ చూపునదో చిత్రంగా చిత్తుచేసింది.

"ఏ మమ్మా! ఇంత మంచిచీర కీసుండు దెబ్బ ఎల్లా తగిలిందమ్మా!" అని అడిగింది. ఒక త్రిలింగదేశపునంగనాచి, ఆ వీడ్కోలు విందుకు వచ్చిన నాటి ముచ్చెకంటులలోని

ఒక చమత్కారిణి. "అది నానుదా చేసింది" అని మురగప్ప ఒక పెద్ద గొడవ చెప్పేడు. ఆ గొడవే ఈ కథ:—

"నేను 26వ ఏట తెనుగుదేశంలో త్రిమ్మటి కాడనైనాను. మరి అయిదేండ్లకు ఇది నన్ను "జాయిన్" అయి నా "లైఫ్"లో వదలని "పార్టనర్"గా వుంటూ, కూడాకూడా వచ్చేది ఎక్కడకు పడితే అక్కడకు - అడవిలో ఒకానొక భాగంలోనికి మాత్రం నీవు రావస్తి కాదు" అని శాసించేవాణ్ణి-కారణం ఆ ప్రాంతాన్ని ఒక పెద్దపులి, భయంకరమైంది, త్రచ్చాడుతూవుంటేదని పుకారు. అప్పటికి నా తులసీతుల్యామ్మాళ్‌కు ఇరవై మూడువేళ్లు. పిల్లాజెల్లా మాకు నేటికీ లేరు-నాడూ లేరు.- అయితే అప్పుడు కలుగుతారనే 'హోప్' 'రాంబా' వుండేది. చెప్పవద్దూ! "పెద్దపుల్లు అన్న మాటేమిటి? నాగుబాములు, అలమ్మండేలు, దంతావళాలు ఎక్కడపడితే అక్కడ ఆ కీకారణ్యంలో పగలనక రాత్రనక తిరుగాడుతూవుంటాయి. నీవురాదు" అని బోధించేవాణ్ణి. మనిషి ఇప్పుడంటే ఇలా వుంది కాని అప్పుడు దాని యౌవనం ముప్పిరిగొన్నవి నరాలా నారాలా అన్నంత వాయ్యారంగా నడిచేది. అదికట్టని 'వోయిల్' లేదు. అది రాచుకోని ఆయిల్ లేదు. గళ్లదో నాడు, పువ్వుల్దో నాడు, చుక్కల్దో నాడు, మొక్కమామిడి పిందెలదో నాడు, గోధుందో నాడు, గోధూళి చిన్నెలదో నాడు మువ్వన్నె మెకము చారలదో నాడు ఇలా ఎన్నెన్నో కట్టి, గట్టి వాళ్ళే కాకుండా కట్టు వన్నెకూడా చీరతో మమైకం అయిపోయేలా కుచ్చెళ్లు పోసుకు కూరిమి, పేరిమి కాపటిచేది.

"ఎన్నాళ్లకూ చంపలేకున్నారేం? ఈ పెద్దపులిని?" అని అడిగింది. ఓనాడు. "ఈనాటి రాత్రితో దానిపనిసరి" అన్నాను. 'అవితే మాటొగ్గారన్న మాటే మళ్లీ?' అని పునః ప్రశ్నించింది. ఒక మేకపిల్లను కట్టివేసి, ఒక చెట్టుమీద మంచెఅమర్చుమన్నాను జవానులతో. నేటిరాత్రి పవర్ణమి వెన్నెల. ఆ వెలుగునే దాన్ని తప్పకుండా చంపితీరతాను అన్నాను. అంటూ తుపాకిలోకి ఒకే గుండు దూర్చాను. నాతో 'ఒకమాట ఒక బాణం' అన్నట్టు "ఒకేషాట్" అని ప్రగల్భం పోయాను. వెంటనే తులసీతుల్యామ్మాళ్, ఏంచేసిందీ—మూడు రంగుల గీతల రచీ ఒకటి రంయిని కట్టుకుని నున్నని పిక్కలు పైకికనపడేలా, కుచ్చెళ్లు వెనక్కు విఱుముకొని, ఒక విల్లు బుజాన్ని వేసుకుని ఒకఅంబు చేతపట్టి "నేనూ వస్తాను!" అంది. "బాణం ఎందు" కన్నాను. "ఎందుకేమిటీ? కర్రలేకుంటే గొర్రెకూడా కరుస్తుంది. ఏదో పుల్ల చేతులోవుండాలి. మరిన్ని నాకు మాత్రం శౌర్యం లేదనుకున్నారా? మీకు బాణం అంటే గుండుకాని, నాకు బాణం అంటే బాణమే! మాట అంటే మాటే! కాబట్టి వస్తాను అంటే వచ్చాను అన్న మాటే. కొడతాను అంటే కొట్టాను అన్న మాటే." అంది. "బలేగావుందే నీవ్యాపారం! ఆ పెద్దపులి ఉపద్రవమైన ఉగ్రరూపం దాల్చే మృగము. ఓడిపోగలవు దాని ఉదుటుకు. అది ఉఱికిందా అంటే ఉర్వీసమస్తం దద్దరిల్లిపోయేని. అఱిచిందా అంటే ఆకాంతాలు ప్రతిధ్వనించి బొంగురుపోయేని" అన్నాను. అంగీకరించలే, ఎన్ని చెప్పినా ఆ పొద్దు ఇంటివద్ద ఉండిపోవడానికి ఈ యిల్లాలు. రమ్మన్నాను! గత్యంతరం లేక. గమ్మన పయనమయింది నాతో-

కీకారణ్యం అడ్డనుడి మేం మాటొగ్గిన మానుకడకు మలుసంజవేళకే వెళ్లి చెట్టెక్కిపోయి, చెట్టుమీద అమర్చిన మంచెపై సక్కినిక్కి కూర్చున్నాం! ఇద్దఱంకూడా, కింద కట్టివుంచిన మేకపిల్లను క్రీగంట కంటూ!

అపరరాత్రికి పులివచ్చే చప్పుడయింది. తులసికి సంజ్ఞ చేశాను. "వస్తూవుంది జాగ్రత్త! నీవు మాత్రం తెలివితక్కువగా దాన్ని బాణం విసరి రెచ్చగొట్టక! నేను చంపివేస్తాను. నీవు అలా చూస్తూవుండు. బాణానికి చావదు పులి. అందులోనూ అబలవేసే అంబు అసలే తగులదు." అని బోధించాను!

పులియొక్క ఘోరాకారం, వెన్నెల సీడలంట తన చారలు వెలడికాకుండా వెల్లడి అయ్యే సొగసుతో బయలుపడి, మేకపిల్లను దరిసింది. మేక అరిచింది. వణికింది. కాని పులి ఆసన్నజంతువుని వెంటనే చంపక, గోళ్లు ముడుచుకుని మెత్తని పంజా దిండుతో నిమిరినిర్నిమిత్తమైన సెనరు ఎంతో కాపరిచింది. ఆ శార్దూలరాజుయొక్క ఆ పొందికకూ ఆ కాపరుస్తూవున్న పొత్తుకూ ఆశ్చర్యపోతూ తులసీతుల్యామ్మాళ్ తన రెండుకళ్లూ తిరిగిపోయేలా నేలంక వింతగా చూస్తూవుంది. ఇట్టే చపేటలా ఒక్కదెబ్బ మేకను కొట్టి గుటకాయిస్వాహా చేదామని పంజా యెత్తింది పులి. నాచెలి తన కాపాశంగా ఎక్కడ లేని కోపంవచ్చి, పులి ఎత్తిన పంజాకు గ్రుచ్చుకునేలా తన చేతనున్న బాణంములికి విసిరించి. ఆ బాణం యొక్క

(15-వ పేజీ చూడుడు)

సర్వోత్కృష్టమైన
"కానన్ దేవన్"
టీ మాత్రమే త్రాగండి.
Kanan Devan Tea
KANAN DEVAN TEA
Quality Production
ఏజంటు: కర్నూలు, అనంతపురం, కడప & చిత్తూరు జిల్లాలకు
కె. ఎ. జోషి, అనంతపురం.
టోకు వ్యాపారస్తులకు విశేష సౌలభ్యము
వివరములకు నేడే వ్రాయండి.

తిరిగినవారిని ఖండించుటకును ఆజ్ఞాపించెను. మరియు ప్రధానచత్వరములలో కాపుగా నుండ నెక్కువందల వీరుల నాజ్ఞాపించి యాతడు పంపెను అట్లు పంపిన ప్రతిదళమునకును నాయకులను, ఉపనాయకులను వెంటనే నిర్ణయము చేసెను.

ఇట్లాజ్ఞలు నిర్వర్తించి తనపై పెట్టుకున్న భారమునకై యొక్క గడియపాటు యోచించెను. అంతలో తాను పూనిన కార్యమునకు వీరశైవవీరుల సహాయము లేనిది సాధించుట కష్టమని యాతనికి స్ఫురించినది. అప్పటికే స్వయంభూదేవాలయమున నందరు బ్రాహ్మణులు శస్త్రధారు లగుట తిలకించిన శివభక్తులకును ఆవేశము హెరిగియున్నది వారి కేదో మహాశివకార్యము నిర్వర్తింపవలసిన యదను వచ్చిన దని పొడకట్టినది వారందరును చేతి కందిన ఆయుధములు—కర్రలు, కట్టెలు, కత్తులు, బల్లెములు, గొడ్డళ్ళు, పలుగులు, పారలు—ధరించి యన్నమంత్రీశ్వరుల యాజ్ఞలకై నిరీక్షించుచుండిరి

అన్నమంత్రియు వారి నందరగూడ దళములుగా విభజించి నాయకులను, ఉపనాయకులను నిర్ణయించి కూడదీసెను అంతలో నిద్దరు యువకులు అశ్వము లెక్కివచ్చి అన్నమంత్రీశ్వరున కొక కవచమును, శిరస్త్రాణమును, ఖడ్గాద్యాయుధములు నర్పించి యొక యశ్వరాజమును ఇచ్చి, తెమ్మ నాతనికి అంగరక్షకులుగా నుండ ననుజ్ఞ వేడిరి. అన్నమంత్రియు వల్లె యని కవచాదులు ధరించి సోమయాజులకు నమస్కరించి సెలవు పుచ్చుకొని అశ్వముపై నా నూతనసైన్యముతో బయలుదేరెను

తిక్కనసోమయాజులు స్వయంభూదేవాలయముననే ఉండిపోయిరి.

అన్నమంత్రీశ్వరుని సేనలు అరగడియ దాటకముందే పోయి మహాసంరంభముతో జైనవసదిని ముట్టడించెను. అచ్చట నున్న మహాసేన యొకటి వారిని క్రోధారభటితో నెదుర్కొనెను

---

# ముష్వన్నె

(12 వ పేజీ తరువాయి)

సూదిపదును పులికి తీవ్రంగా సోకింది కాబోలు బొబ్బరించి అమాంతంగా ఎగసి, పైకొమ్మ చివరందుకొని ముందరి రెండు పంజాల క్రొవ్వాడి గోళ్లను దూసించై "నూర్ల" పట్టు పట్టి, ఉయ్యాల వూగినట్టు వూగుతూ, పైని మమ్మల్ని చూచి, ఇరువుర్ని ఒకేసారి చుట్టబెట్టి తుదముట్టించేలా, తోక నెగరవేస్తూ పగపట్టిన పాతశత్రువులా విజృంభించింది.

పులివూపే వూపుకు మేం కూర్చున్న చెట్టుఅంతా, తలక్రిందులయినట్టయి, మేం పొంచున్న మంచె ఎక్కడుందో మాకే తెలిసిందికాదు. తులసీతుల్యామ్మాళ్ బెదరి బిగిసెడి, కిందకు జారిపడుతూ, ఏ కొమ్మగా అయితే పులి కోపపుచ్చుకు వూగుతోందో ఆ కొమ్మ చంక తనచంక నానుకొని, తాను కట్టుకొన్న "ముష్వన్నె" చీర కొంగు వ్రేలాడి, పులితోకతో సరిసమానంగా లేచిపోయేలా లెబరపై వ్యత్తియుల్లూతను జాలి గొలిపింది.

ఎంత ఈమెపంకకు జరిగి ఈమెను 'పప్పడ్' లా నలిచేదామన్నా పులి మతి జరగలేకపోయింది ఆ గొమ్మ మెత్తందనంవల్ల ఆ పులియొక్క గోళ్లు ఎంతో లోతుకు దించుకు పోవాలు!

అయినా నా ప్రియురాలి కంత చేరిగ్గా పెద్దపులి నోరావలించి వుంటూవుంటే, నే సహించడ మేలా? "ఢాం' మని పులి ముఖానికి గురిపెట్టి గుండు వదిలాను అదే వేళకు తులసీతుల్యామ్మాళ్ చెంగు పైకెగిరి అడ్డొచ్చింది. కాని అది సన్నని యొల్లె కావడంచేత గుండు దానిగుండా దుసెళ్లి ఆ పులి ముఖాన్ని తగిలి, పులిపులి యావత్తూ అంత దూరాన్ని పడిచచ్చేలా చేసింది అమాయకపు మేక పాపం! ఊ! "మే" అని కూక! ఎవడో గొల్లడింకా వచ్చి తనను కాపాడతాడని?

నేను వెంటనే క్రిందకు దిగి ముందు జాగ్రత్తగా జవరాలిని సందెట్లోకి దిగిచికొని భయంలేదని సముదాయించి, కొంగూ కుచ్చా సరిది, మేకపిల్ల నామె కందిచ్చి, పులివద్దకు వెళ్లి పరిశీలించాను. పరిశీలిస్తూ పిలిచాను "వచ్చి చూడు" అని. కాని దాని దగ్గఱకు మతివచ్చి చూడ్డానికే జడిసిపోయింది నా ప్రేయసి కళ్లు మూసేసుకుంది "మీరే దాన్ని పరీక్షించండి. నన్నీ మేకపిల్లతో ఇల్లా ఇంటికి క్షేమంగా పోనీయండి. పులిని చంపిన పాపంమీది మేక పిల్లను రక్షించిన పుణ్యం నాది!" అని అంటూ వచ్చినదారినే గూడు చేరకుంది నా పెట్ట.

అవితే చీర ఎప్పుడు ఇంటివద్ద మడతపెట్టుకునేటప్పుడు చీర చెంగుని పెద్ద గుండుదెబ్బకన్నం ఆమెకు గోచరించింది. అప్పట్నుంచి ఆచీర మతి కట్టక ఆ పెద్దపులి చర్మంప్రక్కనే నా యొక్క సాహస కార్యాలయొక్క అసంఖ్యాకచిహ్నాల్లో అదికూడా వొక్కటిగా వ్రేలాడగట్టింది నేడు మీకందఱకూ చూపాలనో, లేక ఆఖరి తూరి అటవీశాఖోద్యోగియొక్క ఘాయా నాలో ఇంత కలదని వెల్లడించాలనో, ఇక్కడకు కట్టుకు వచ్చింది "

అని గుక్క తిరక్కుండా, ప్రాసగ్రుచ్చినట్టు, వెలిబుచ్చాడు ఒకానొక గాథ మురుగప్పణ్! విన్నవారందఱూ ఆమునిలి అ[illegible], ఆశోకగుండా మంగోమాటు చూస్తూ విస్తుపోయారు మగడు వారి అందరి ఎదర ఆమెను ముద్దుపెట్టుకున్నవాడై, "ఇదే ఈ పైనుంచి నన్ను వెంటాడించే పెద్దపులి" అని అన్నాడు తులసీతుల్యామ్మాళ్ తన బోసి నోటితో నవ్వుతూ తన భర్త అన్నదానికి మారాడక వాసి కెక్కింది

---

## నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది మేహము, నిశ్శక్తి నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును కాంతిని వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

తు॥ డబ్బి రు 3-4-0 పోస్టేజి 10 అ

సి. సి. ఏ. & కంపెని.

పెరిదేపి-నెల్లూరు జిల్లా.

## తెలుగు మెఱుగులు

గ్రంథకర్త : వేటూరి ప్రభాకరశాస్త్రి,

తెలుగుదినము, తెలుగు సంప్రదాయాలు తెలుగుభాష అవతరించిన విధము. తెలుగు తేటదనము, తెలుగుకవితాపారమ్యము శాస్త్రి గారి పాతిక ముప్పయి సంవత్సరాల సాహిత్య కృషి ఇందులో మూర్తీభవించి యున్నది. వెల రు. 2/- తపాలాఖర్చులు 0 7-0.

## మేనేజరు, ఆంధ్రగ్రంథమాల,

నెం 7, తంబుచెట్టి వీధి, మదరాసు